గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎం.ఎస్.రామచంద్ర రావు

సివిల్ రివిజన్ పిటిషన్ నెంబరు.69/2015

ఉత్తర్వు:–

సీనియర్ సివిల్ జడ్జి, కదిరి కోర్టు వారు ఐ.ఏ.సంఖ్య. 316/2014లోని ఓ.ఎస్.సంఖ్య.81/2012 కేసులో తేది.15-12-2014 నాడు జారీ చేసిన ఉత్తర్వును సవాల్ చేస్తూ, భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 227 క్రింద ఈ రివిజన్ పిటిషన్ ను దాఖలు చేసిరి.

**2.** ఇందులో పిటిషనర్ పైన చెప్పిన దావా లో ప్రతివాదిగా నున్నాడు.

**3.** ప్రామిసరీనోటు ఆధారముగా కొంత పైకమును పిటిషనరు వద్ద నుండి రాబట్టుటకు ప్రతివాది పై దావాను పిటిషనరుకు వ్యతిరేకముగా దాఖలు చేసెను.

**4.** దావాలోని ప్రామిసరీ నోట్ నకిలీ అని వ్రాతపూర్వక వాంగ్మూలమును పిటిషనరు దాఖలు చేసెను.ఎగ్జిబిట్ ఎ-1 నుండి ఎ-3ను చేతి దస్తూరి మరియు వేలిముద్రల నిపుణులకు పంపించవలసినదిగా ఇండియన్ ఎవిడెన్స్ చట్టము, 1872లోని సెక్షన్45 క్రింద పిటిషనర్ ఐ.ఎ.సంఖ్య. 316/2014ను దాఖలు చేసెను.ఆ దరఖాస్తులో అతడు తన సంతకమును కోర్టు హాల్లో తీసుకుని వాటిని ఎగ్జిబిట్స్ ఎ1 నుండి ఎ3 సంతకాలతో సరిచూడవలెనని పేర్కొనెను.

**5.** ఈ దరఖాస్తును ప్రతివాది వ్యతిరేకిస్తూ ఎగ్జిబిట్స్ ఎ1 నుండి ఎ3 సంతకాలతో సరిచూచుటకు కావలసిన పిటిషనర్ యొక్క సమకాలీన సంతకములు ఇవ్వలేదని మరియు వకాలత్ లోనూ లిఖిత

వాంగ్మూలములోనూ, ఇతర పత్రములలోనూ అందు బాటులో గల పిటిషనర్ యొక్క సంతకములు ఎగ్జిబిట్స్ ఎ1 నుండి ఎ3లోని సంతకములలో సరిపోవుచున్నవని వాదించెను.

**6.** దిగువ కోర్టు తేది.15-12-2014 నాటి ఉత్తర్వు ద్వారా అట్టి దరఖాస్తును కొట్టి వేసెను.పిటిషనర్ తరపు న్యాయవాది తనంతట తానే, కోర్టులో ప్రవేశ పెట్టుటకు ఒప్పుకొనదగిన సంతకములు అందుబాటులో లేవని ఒప్పుకోనెను. సరిపోల్చవలసిన సంతకములు ఉంటే తప్ప, నిపుణుడు ఏ అభిప్రాయమునైనను ఆ విషయములో వ్యక్తీకరించుట కష్టతరమగునని క్రింది కోర్టు వారు తీర్మానించిరి.

**7.** అట్టి ఉత్తర్వును సవాలు చేస్తూ, ప్రస్తుత రివిజన్ దాఖలు చేయబడెను.

**8.** పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీ ఎన్.అశ్వర్ధ నారాయణ , మరియు ప్రతివాది తరపు న్యాయవాది శ్రీ.ఎమ్. ప్రసాదరావు యొక్క వాదనలు వినినాము.

**9.** పిటిషనర్ తరపు న్యాయవాది ఈ విధంగా వాదించెను:- దిగువ కోర్టు వారు ఎగ్జిబిట్స్ ఏ1 నుండి ఏ3 వరకు గల సంతకములను కోర్టులో బహిరంగముగా పిటిషనరు నుండి తీసుకొనబోయే సంతకములతో సరిపోల్చుటకు నిపుణుని వద్దకు పంపి ఉండవలసినది. మరియు ప్రవేశ పెట్టబడిన సంతకములు అందుబాటులో లేకపోయిననూ

క్రింది కోర్టు వారు ఈ విధమును అమలు పర్చవచ్చును.

**10.** అట్టి వాదనలతో నేను ఏకీభవించలేను.

**11.** బహిరంగ కోర్టులో పిటిషనరు యొక్క సంతకములు తీసుకొనబడితే, పిటిషనర్ తన సంతకమును మార్చి వేయుటకు చాలా అవకాశమున్నది. అందువలన, ఒకవేళ అందుబాటులో ఉంటే పిటిషనర్ యొక్క సంతకాలతో ఉన్న సమకాలీన దస్తావేజులపైననే ఆధారపడుట ఎప్పటికి సురక్షితము, అప్పుడు అట్టి వాటిని నిపుణుని యొక్క అభిప్రాయము కొరకు పంపవచ్చును. అట్లు సరి చూడదగిన సంతకములు సమకాలీన దస్తావేజులపై లేవని, క్రింది కోర్టులో, పిటిషనర్ తరపు న్యాయవాదే స్వయముగా ఒప్పుకొని నందున క్రింది కోర్టు వారు జారీ చేసిన అధికార ఉత్తర్వులో ఎలాంటి దోషము లేదు.ఈ రివిజనులో నాకు ఎటువంటి యోగ్యత కనిపించుటలేదు మరియు తదనుగుణంగా అది కొట్టివేయబడుతుంది.ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

**12.** ఈ రివిజన్ లో, పెండింగ్ లో ఉన్న ఇతర దరఖాస్తులు ఏదైనా ఉంటే అవి కొట్టివేయబడతాయి.

న్యాయమూర్తి, ఎం.ఎస్. రామచంద్ర రావు

తేదీ: 09-07-2015